# ఖరీఫ్ పంట కోత సమయములో అంచనా ధరలు 2016-17

**శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారి ఆధ్వర్యయములో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (అమిక్) వారు ఈ క్రింది పంటలకు అంచనా ధరలు విడుదల చేసారు దీని ప్రకారం.**

## వేరుశనగ క్వింటాలుకు రూ. 4500/- ఉండే అవకాశం

వేరుశనగ ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచ దేశాలలో రెండవ స్థానములో ఉన్నది. చైనా, భారత దేశాలు ఉత్పత్తిలో మొదటి, రెండు స్థానాలలో ఉన్నా ఎగుమతులలో వారి ప్రాతినిధ్యం ఎక్కువగా లేదు. ఉత్పత్తిలో ఎక్కువశాతం ఆ దేశాలలోనే వినియోగించ బడుచున్నది. దేశంలో వేరుసనగ కాయలు ఉత్పత్తి **80** శాతం ఖరీఫ్ లో రాగ, **20** శాతం రబీ సీజన్ లో పండు చున్నది. ఈ నేపద్యంలో మోడల్ ధరలు విశ్లేషణ ద్వార ఈ సంవత్సరం ఖరీఫ్ కోత సమయములో వేరుశనగ ధరలు క్వింటాలుకు ఓక్కింటికి రూ. **4500-4700/-** ఉండునని వెల్లడించడమైనది.

## ప్రొద్దుతిరుగుడు ధరలు క్వింటాలుకి రూ. 3700/- ఉండును

భారతదేశము **95** శాతం ప్రొద్దుతిరుగుడు నూనెలు ఉక్రేయన్ నుండి దిగుమతి చేసుకొనుచున్నది. **2014-15** సంవత్సరములో 1.5 మిల్లియన్ల టన్నుల ప్రొద్దుతిరుగుడు నూనెను ఆ దేశము నుండి దిగుమతి చేసుకొన్నది. **2016-17** సంవత్సరములో సాధారణ విస్తీర్ణము అయితే ఖరీఫ్ కోతనాటికి ప్రొద్దు తిరుగుడు గింజలు ధర క్వింటాలుకు రూ. **3600-**3700/- గా ఉండే అవకాశము.

## మొక్కజొన్న ధరలు క్వింటాలుకు రూ. 1400/- ఉండే అవకాసం

మొక్కజొన్న ప్రపంచ ఉత్పత్తి 2016-17 సంవత్సరములో సుమారుగా 98.2 కోట్ల టన్నులుగా అంచనా వేయబడింది. ఈ అంశం ప్రపంచ మొక్కజొన్న ధరలపై ప్రభావం చూపే పరిస్థితులు నెలకొనవచ్చును. ఈ సంవత్సరము మనదేశ ఉత్పత్తిలో సుమారుగా 4 మిలియన్ల టన్నులు తగ్గుదల కనపడినది. అందువలన భారతదేశం 5 ప్రపంచ దేశాలతో దిగుమతుల ఒప్పందం చేసుకున్నది. ప్రపంచ దేశాలలో మిగులు పరిస్థితుల దృష్ట్యా, ఈ సంవత్సరములో ఖరిఫ్ కోతనాటికీ మొక్కజొన్న ధరలు క్వింటాలుకు రూ. 1350-1400 ఉండే అవకాశం.

## కందులు ధరలు ఖరిఫ్ కోతసమయానికి సుమారుగా రూ. 7000/- ఉండే అవకాశం

దేశంలో అపరాల ధరలు చూచినట్లు అయితే మార్చి, 2015 నుండి ఇప్పటికి రెండింతలు పెరిగాయి. ఈ అపరాలలో ముఖ్యముగా కందులు మరియు మినుములు ధరలు చాల ఎక్కువగా పెరిగాయి. ఈ ధరలు పెరుగుదల అరికట్టడానికి, ఎకనామిక్ ఎఫైర్స్, క్యాబినెట్ కమిటి వారు రబీ 2015-16 లో ఒక లక్ష టన్నుల బఫర్ స్టాక్ నిలువ ఉంచతానికి అనుమతి ఇచ్చారు. ఈ సంవత్సరము వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లయితే, ఖరీఫ్ కోత నాటికి (జనవరి,2017) కందుల ధరలు క్వింటాలుకు రూ.6500 – 7000 వరకు ఉండే అవకాశం.

## పెసల ధరలు ఖరీఫ్ కోతనాటికి రూ. 5500 – 6000 ఉండే అవకాశం

అపరాల ధరలు 2015 సంవత్సరములో ఆకాశాన్ని అంటినాయి. భారత దేశంలోని అపరాల ఉత్పత్తి మరియు పెరిగినటు వంటి దిగుమతులు, ధరలు పెరగడానికి కారణాలు. అవేకాకుండా అపరాల ముఖ్య రాష్ట్రాలైన మహారాష్ట్ర మరియు కర్ణాటకాలో తగ్గిన ఉత్పత్తి కూడా

ముఖ్య కారణము. ఇవే కాకుండ మయన్మార్, కెనడా మరియు ఆస్ట్రేలియాలో వాతావరణ ప్రతికూల పరిస్థితులు, ప్రస్థుత పరిస్థితికి కారకాలు. భారత దేశంలో దాదాపు 90 శాతం అపరాలు విస్తీర్ణము వర్షాధారం. అందువలన అపరాల ఉత్పాదకత కెనడా దేశంలో సాధించిన దాని కంటే 50 శాతము తక్కువగా ఉన్నది.

ఈ సంవత్సరములో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి అని భావిస్తూ, పెసల ధరలు, ఖరీఫ్ 2016 కోత సమయానికి సుమారు ప్రతి క్వింటాలు రూ. 5500 – 6000 ఉండే అవకాశం ఉన్నదని అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటరు, వ్యవసాయ కళాశాల, తిరుపతి వారు వెల్లడించారు.

## సోయా ధరలు క్వింటాలు రూ. 3000 ఉండే అవకాశం

అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు లాటిన్ అమెరికా దేశాలలో సోయాబీన్ పంట అధికంగా నమోదు అయినది. దీని వలన సోయా ధరలు ఆగష్టు 2015 నాటికి క్వింటాలు రూ.3062 గా నమోదు అయినది. కానీ చైనా అమెరికా సంయుక్త రాష్ట్రాల నుండి సోయా దిగుమతి నిర్ధారణ చేసిన కారణంగా ధరలు మరల పెరిగి క్వింటాలు ధర రూ.4120 చేరింది. అదియును గాక భారత దేశం సరిగాలేని వాతావరణ పరిస్థితులు ఉత్పత్తిపై కొంత ప్రభావం చూపాయి. ఈ పరిణామం వలన ధరలు కొంత పెరగడం జరిగింది. ఈ సంవత్సరం దేశంలో ఉత్పత్తి 86 లక్షల టన్నులుగా అంచనా వేయబడినది. అది పోయిన సంవత్సరము 90 లక్షల టన్నులు. కాబట్టి ఈ పరిస్థితులలో సోయా బీన్ ధరలు ఖరీఫ్ కోత నాటికి క్వింటాలుకు రూ.3000-3200/- ఉండవచ్చునని భావించడమైనది.

## మిర్చి ధరలు కోతనాటికి క్వింటాలకు రూ. 9000/- తగ్గవు

మిర్చి ఉత్పత్తి మధ్యప్రదేలో వరుసగా 2014 మరియు 2015 లో దెబ్బతిన్నది. దానివలన ఉత్పత్తి 35 నుండి 40 శాతం తగ్గినది. ఆంధ్ర ప్రదేశ్ లో 2015-16 లో వర్షభావ పరిస్థితులు వలన, మిర్చి ఉత్పత్తి సుమారు 25 నుండి 30 తగ్గనున్నది. ప్రస్తుత ఉన్న ధరల పరిస్థితులు దృష్ట్యా 2016-17 లో దేశంలో మొత్తం రైతులు విస్తీర్ణాపరంగా సానుకులంగా స్పందించే అవకాశం ఉన్నది. 2016-17 వర్షాలు సానుకులంగా ఉంటాయి అని ఆశిస్తూ కోతనాటికి మిర్చి ధరలు అంచనా వేయడం జరిగినది. మార్కెట్ సర్వే మరియు ప్రస్తుత మార్కెట్ల సరళి చూచినట్లు అయితే ధరలు ప్రతి క్వింటాలకు రూ 9,000 కంటే తగ్గే అవకాశం లేదు.

## ప్రత్తి ధరలు కోతనాటికి రూ. 4500/- ఉండే అవకాశం

కాటన్ ఆసోసియాషన్ ఆఫ్ ఇండియా వారి లెక్కల ప్రకారం 2015-16 లో ఉత్పత్తి 345 లక్షల బేళ్ళుగా అంచనా వేశారు. గత సంవత్సరము ( 2014-15) లో కాటన్ మిగులు 73.60 లక్షల బేళ్ళుగా కాగా, 2015-16 అదే మిగులు 128.60 లక్షల బేళ్ళుగా తేలింది. మహారాష్ట్రా, తెలంగాణా మరియు ఆంధ్ర ప్రదేశ్ లో ఈ సంవత్సరము ఉత్పత్తి, గత సంవత్సరముతో సరి సమానంగా ఉనట్లు అంచనా వేయబడినది. ప్రత్తి అంచనా ధరలు ఈ సంవత్సరంము కోతనాటికి ప్రతి క్వింటాలకు రూ. 4500/- ఉండే అవకాశం ఉన్నది.

## పసుపు ధర క్వింటాలుకు రూ. 8000 /- ఉండే అవకాశం

ఈ సంవత్సరము, పసుపు తప్ప అన్ని సుగంధ ద్రవ్యముల ధరలు అంత ప్రోత్సాహకరంగా లేవు. పసుపు ఉత్పత్తి రెండు మూడు సంవత్సరములుగా తగ్గుతూ వస్తున్నది ఎందుకనగా పసుపు విస్తీర్ణము ఇతర లాభసాటి పంటలకు మళ్ళించడమైనది. వ్యాపారస్థుల కధనం ప్రకారం ప్రస్థుత పసుపు ఉత్పత్తి 30-35 లక్షల బస్తాలు కాగా, నిల్వ 10-15 లక్షల బస్తాలుగా ఉన్నది. ఈ పరిస్థితులలో 2016-17 కోత నాటికి పసుపు ధర క్వింటాలుకు రూ. 7500-8000/- గా ఉండే అవకాశం.